# క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న అరటి పంట పరిశీలిన

**- నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం**

**- ఉద్యాన అధికారి**



పులివెందుల కదిలించే వార్త మే 2:
గత గురువారం రాత్రి వీచిన పెనుగాలుల ధాటికి పులివెందుల మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా నల్లపురెడ్డి పల్లె గ్రామంలో రైతులు సాగు చేసిన అరటి తోటలు భారీగా దెబ్బతిన్నాయి.ఈ నేపథ్యంలో, పులివెందుల ఇంచార్జ్ ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి శనివారం బాధిత ప్రాంతాలను సందర్శించి,క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చారు.బాధిత రైతు సోదరులు ఈ క్రింది సూచనలను పాటించాలని కోరారు.నష్టపోయిన రైతులు వెంటనే తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్ర (=దీఖ) సహాయకులకు సమాచారం అందించాలన్నారు.తమ పొలాల వివరాలను నష్టపరిహార నివేదికలలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని పట్టాదారు పాసుబుక్ జిరాక్స్బ్యాంక్ అకౌంట్ వివరాలుఆధార్ కార్డు జిరాక్స్పై పత్రాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తక్షణమే అందజేయాలని వారు స్పష్టం చేశారు.?మండల వ్యాప్తంగా జరిగిన నష్టంపై స్పందిస్తూ, ప్రాథమిక అంచనాల ప్రకారం పులివెందుల మండలంలో సుమారు 205 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.ఈ మేరకు ప్రాథమిక నివేదికలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు ఆయన వెల్లడించారు.?ప్రభుత్వ సాయం అందే వరకు రైతులు ధైర్యంగా ఉండాలని,అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# ఆలయ స్థలాలను కబ్జాకు గురి కాకుండా కాపాడండి.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త మే 02
స్థానిక వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలాలను కబ్జాకు గురికాకుండా కాపాడాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు భజరంగ్ దల్, విశ్వహిందూ పరిషత్ సభ్యులతో కలసి ఆలయ ఈవో కడప సుభాష్ ను కోరారు. శనివారం ఈ మేరకు వారు దేవస్థాన కార్యాలయంలో ఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ ఉన్నది. కాంప్లెక్స్ వెనుక వైపు ప్రైవేట్ వ్యక్తుల స్థలాలు ఉన్నాయి. అందులో ఉన్న ప్రైవేటు వ్యక్తుల యజమానులు దేవస్థాన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులతోపాటు మేమందరము శుక్రవారం రాత్రి పనులు నిలిపివేయాలని అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. అంతేకాకుండా దేవస్థానానికి సంబంధించి 20 అడుగుల రస్తాను కూడా కొంతమేర ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమణకు గురైందని తెలిపారు. దేవస్థానానికి సంబంధించి 416 సర్వే నెంబర్ లో 70 సెంట్లు స్థలం ఉంది వాటిని కూడా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వాటి ని కబ్జాకు గురికాకుండా కంచె వేయవలసిందిగా కోరుచున్నాము. హిందువుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని దేవస్థానానికి సంబంధించి స్థలాలన్నీ ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ విశ్వహిందు పరిషత్ జిల్లా సహ కార్యదర్శి విశ్వనాథరెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ దివాకర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మాధవ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 02 చక్రాయపేట మండలం చిలే కాంపల్లి పంచాయతీ,మేకల వాండ్లపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల మాధవరెడ్డి అనారోగ్యంతో, వయోభారంతో శనివారం స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచెర్ రమణ, శాసనమండలి సభ్యులు రామ్ భూపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి,స్థానిక నాయకులు జగన్మోహన్ రెడ్డి, పంచ కొండారెడ్డి తదితరులు మాధవరెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మాధవరెడ్డి తనకు ఎంతో ఆత్మీయుడని,పెద్దమనిషి అని,ఆయన మరణం చక్రాయ పేట మండలానికి తీరని లోటని అన్నారు.మాధవరెడ్డి పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేశారు.

# గండి మారెన్న పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 02
గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో రాచవీటి మారెన్న గత 42 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తూ సేవ చేస్తూ ఉన్నాడు. ఇటీవల పదవి విరమణ చేశాడు . మారెన్న పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, టిడిపి వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి మునిరెడ్డి, గండి దేవస్థానం చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పట్టెం గురు ప్రసాద్, దేవస్థానం ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ట్రస్ట్ బోర్డు మెంబర్ రామచంద్రారెడ్డి, ఎద్దుల చంద్ర, అశోక్, పవన్, తేజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డిరవీంద్రనాథ్ రెడ్డి,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పవిత్ర పాపాగ్ని నదీ తీరాన శేషాచల పర్వతశ్రేణుల్లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో 42 సంవత్సరాలు సేవ చేసే భాగ్యం కలిగినందుకు మారెన్న ధన్యజీవి అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు.ఈ నేపథ్యంలోనే మారెన్న పదవీ విరమణ చేశారన్నారు.మారెన్న శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, ఆనందాలతో సాగాలని ఆకాంక్షించారు.

# అన్నమయ్య గొప్ప సంఘసంస్కర్త - తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 02
పద కవితా పితామహుడు, తెలుగులో తొలి వాగ్గేయ కారుడు, భక్తకవి, వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అయిన తాళ్లపాక అన్నమాచార్య గొప్ప సంఘసంస్కర్త కూడా అని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు అన్నమయ్య 618 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తాళ్లపాక అన్నమాచార్య 32 వేలకు పైగా సంకీర్తనలు రాశాడని, ఆయన సంకీర్తనల్లో భక్తి,సమానత్వం, మానవత్వం, నీతి, జీవన సత్యాలు ప్రతిబింబిస్తాయి అని అన్నారు. మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి ఒకటే- చండాలుదుండేటి సరి భూమి ఒకటే అనే సమానత్వ, సామ్యవాద సిద్ధాంతాన్ని 600 సంవత్సరాల క్రితమే ప్రచారం చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. తెలుగు సాహిత్యానికి అన్నమయ్య ఎనలేని కృషి చేశారన్నారు.అలతి అలతి పదాలతో, కడప మాండలికాలతో,సామెతలతో, సామాన్యునికి సైతం అర్థమయ్యే విధంగా అన్నమయ్య కవిత్వం ఉంటుంది. అన్నమయ్య బోధనలు, సంకీర్తనలు నేటి సమాజానికి ఆదర్శం,అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై గ్యాస్ సిలిండర్ల భారం.

మోడీది కూతల, కోతల, వాతల ప్రభుత్వం.

వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరను ఒక్కసారిగా సిలిండర్ మీద 993 రూపాయలు పెంచడం దారుణం. ఈ సంవత్సరం మార్చి 1వ తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 28 రూపాయలు, మార్చి 7వ తారీఖున 114 రూపాయలు,ఏప్రిల్ మాసంలో 196 రూపాయలు పెంచడం జరిగింది.మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా 993 రూపాయలు పెంచడం జరిగింది . దీని వలన టీ కొట్లు,డాబాలు,హోటల్లు, బేకరీలు స్వీట్ షాప్లు ఇలా ప్రతి ఒక్కరి మీద కేంద్ర ప్రభుత్వం అదనపు ప్రారంభం మోపింది.అంతర్జాతీయంగా పెట్రోల్ ధరలు పెరిగాయి కాబట్టి వాణిజ్య సిలిండర్ల ధరలు పెంచడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సాకు మాత్రమే.అంతర్జాతీయంగా పెట్రో ధరలు తగ్గినప్పుడు సిలిండర్ ధరలు తగ్గించకుండా ఆ లాభాన్ని కంపెనీలు, ప్రభుత్వం మూటగట్టుకున్నాయి. ధరలు పెరిగినప్పుడు ఏమో ప్రజల మీద భారం మోపుతున్నారు.మే 4న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పెట్రోలు, డీజిల్ వంటగ్యాసు ధరలు మోడీ ప్రభుత్వం పెంచుతుందన్న అనుమానాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. మోడీది కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా తయారయిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

# చక్రాయిపేట టిడిపి మాజీ అధ్యక్షుడు మృతి.

**- సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 02 చక్రాయపేట మండలం టిడిపి మాజీ అధ్యక్షుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడైన మాధవ రెడ్డి మృతి చెందడం బాధకరమని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మాధవ రెడ్డి మృతదేహాన్ని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి నేత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, లోమడ బాస్కర్ రెడ్డి (ఎల్ బిఆర్) తో పాటు పలువురు టిడిపి నేతలు నివాళులర్పించారు. అందరిలో కలిసి పోయే మాధవరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆకస్మిక మరణం చాల బాధ వేస్తున్నట్లు తెలిపారు. మాధవరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సేనాని సంచలనం. వ్యవస్థ మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్.

**- పవర్ ఫుల్ నేతగా పవన్ కళ్యాణ్.**

**- జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందిన సేనాని అంటున్న జనసేన నాయకులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 02
జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ పర్యవేక్షణలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ, రాజకీయంగా ఆయన తలచుకుంటే కుర్చీల్లో నాయకులే పారిపోతున్నారు. ఒంటి చేత్తో శాసిస్తున్న ఆ నాయకునికి జాతీయ రాజకీయాల్లో మంచి గుర్తింపు పొంది నిస్వార్థ నాయకుడిగా రాజకీయాలకు వచ్చి వ్యవస్థలో మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తున్నారు. అలాంటి నాయకునికి తాజాగా దేశంలోనే మోస్ట్ పవర్ ఫుల్ నాయకుడిగా స్థానం దొరికింది. దీనితో ఫాన్స్ మనల్ని ఎవర్రా ఆపేది అంటూ సోషల్ మీడియాలో ఓరెత్తిస్తున్నారు. నేరుగా మాట్లాడే ధోరణి, నిజాయితీ ఆయనకు ఉన్న అలవాటు. ప్రజల మద్దతు,అభిమానమే ఆయనకు నిజమైన బలం అని మాట్లాడారు. అందువల్లే దేశంలో అత్యంత శక్తివంతులైన జాబితాలో చోటు దక్కిందిఅని మాట్లాడారు. ఈ విధంగా జాతీయ స్థానంలో పవన్ కళ్యాణ్ కు చోటు దక్కడం వల్ల వేంపల్లి జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి,దేవా, శ్యామ్, ఇడుపులపాయిజయచంద్ర, ముక్తార్, థామస్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో చలపతి.



వేంపల్లె కదిలించే వార్త మే 02
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో జనసేన నేత పోతిరెడ్డి చలపతి పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ నగరం, జుబ్లీహిల్స్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేంపల్లె మండల, ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన నేత పోతిరెడ్డి చలపతి పాల్గొన్నారు. అనంతరం పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిశారు. అలాగే వీరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# గండి క్షేత్రంలో హారతి పళ్లెంలో వేసే కానుకలు హుండీలో వేయాలి.



గండి కదిలించే వార్త మే 02 గండి క్షేత్రంలో హారతి పళ్లెంలో వేసే కానుకలను హుండీలో వేయాలని గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ అవి సక్రమమైన పద్ధతిలో అమలు కాలేదని భక్తులు సమర్పించే కానుకలను హుండీలో వేసేలా మేము ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రధాన అర్చకులు సహకరించలేదని తగు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ కు లిఖితపూర్వకంగా వివరణను రాసి ఇచ్చిన ఆలయ ఇన్స్పెక్టర్ రవిచంద్ర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జయచంద్రారెడ్డిలు.

# అంజన్న సన్నిధిలో భక్తులపై ప్రధాన అర్చకుడి వేధింపులు.

- టికెట్ కొన్నా అదనంగా 2వందలు ఇస్తేనే పూజలు.
- హైదరాబాద్ నుంచి పూజకోసం వస్తే ఏమిటీ వేధింపులు అని భార్గవ్ అనే భక్తుడు ఆలయ అధికారికి పిర్యాదు.
- ప్రాధన అర్చకుడు రౌడీలా వ్యాహరిస్తున్నాడుంటున్నా భక్తులు
- హారతి పల్లెం విషయం పై ప్రధాన అర్చకుడిపై ఆలయ ఇన్స్పెక్టర్. సీనియర్ అసిస్టెంట్ ల పిర్యాదు





వేంపల్లె కదిలించే వార్త మే 02



కడప జిల్లా చక్రాయపేట మండ లం లో వెలసిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకుడి తీరు నానాటికి వివాదాస్పదంగా తయారవు తోంది హారతి పళ్లెం విషయంలో ఈయ న దేవదాయ శాఖ కర్నూల్ డిప్యూటీ క మిషనర్ మరియు ఆలయ సహాయ క మిషనర్ అయిన పట్టెం గురు ప్రసాద్ ఆ దేశాలను భేకాత్తరు చేస్తూ ఎవడైతే నా కేంటి తగ్గేదే లే అంటూ ఆలయ పరువు ను బజారుకిరుస్తున్నట్లు భక్తులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకెళితే అంజన్న సన్నిధిలో భక్తులు హారతి ప ళ్లెంలో వేసే కానుకలను అక్కడే ఉన్న హుండీలో వేయాల్సి ఉంది ఈ విష యంపై కాపలా నిమిత్తం డిప్యూటీ కమి షనర్ ఆలయ ఇన్స్పెక్టర్ రవిచంద్ర రెడ్డి మరియు సీనియర్ అసిస్టెంట్ జయ చంద్ర రెడ్డి లను అక్కడ విధులు నిర్వ ర్తించాలని ఆదేశించాడు హారతి పల్లెలో పడే కానుకలను తీసి హుండీలో వె య్యాలని అలా చేయని పక్షంలో మీ పైన చర్యలు తీసుకుంటానని వారికి గట్టిగా హెచ్చరించారు అయితే ప్రధానా అర్చకుడు మాత్రం హుండీలో వేయా ల్సిన కానుకలను పక్కకు వేసుకుంటూ వచ్చాడు ఈ విషయాన్ని గుర్తించిన ఇన్స్పెక్టర్ సీనియర్ అసిస్టెంట్ ఇద్దరు అడిగితే వారి పట్ల కూడా ఆయన దు రుసుగా వ్యవహరించినట్లు సమాచారం ఈ విషయం డిప్యూటీ కమిషనర్ కు తెలియడంతో ఇన్స్పెక్టర్ తో పాటు సీనియర్ అసిస్టెంట్లను పిలిచి రాత పూర్వకంగా సంజాయిషి ఇవ్వాలని ఆదేశించారు ఉద్యోగ భద్రతపై భ యంతో ఉన్న వారిద్దరూ ప్రధాన అర్చకుడి పై డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం

**అదనంగా 200 ఎందుకు ఇవ్వాలి.**

తాను సింధూరం పూజ కోసం హైదరాబాద్ నుంచి వచ్చానని 500 పెట్టి టికెట్ కొని వెళితే ఎలాంటి సామాగ్రి ఇవ్వకపోగా ప్రధాన అర్చకుడికి 200 ఇవ్వండి అన్ని ఆయన చూసు కుంటాడని చెప్పినట్లు భరత్ అనే భక్తుడు ఆలయ అధికారికి ఫిర్యాదు చేశారు అయినా కూడా ప్రధానార్చకుడు మాత్రం 200 ఇచ్చే వరకు తనకు సింధూర పూజ చేయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై నిలదీ యడానికి ప్రయత్నిస్తే ప్రధానార్చకుడి అనుచరులు వీధి రౌడీలా వ్యవహరిస్తూ పక్కకు నెట్టేడానికి ప్రయత్నించారని మండిపడ్డారు ఇలా చేస్తే ఆలయ ప రువు బజారునపడక ఎలా ఉంటుందని మండిపడ్డాడు ఇంత జరుగుతున్న ప్పటికీ సీసీ కెమెరాలు ద్వారా జరుగుతున్న సంఘటనలను పరిశీలించి తగు చర్యలు తీసుకో వాల్సిన డిప్యూటీ కమిషనర్ పట్టించుకోకపోవడం ఏంటని భక్తుల మండిపడుతున్నారు భక్తులు మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరిస్తున్న ఆలయ ప్రధాన అర్చకుడు పై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు

# జనవాణికి 52 వినతులు తిరుపతి ఎమ్మెల్యే

తిరుపతి కదిలించే వార్త 2 మే



తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 52 వినతులు వచ్చాయి . ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో తిరుమలలో అర్ధాంతరంగా నిలిపివేసిన సచివాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని స్థానికులు ఎమ్మెల్యే ని కోరారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వారికి తెలిపారు. అలాగే వినాయకసాగర్ లో ఓపెన్ జిమ్ పాడైందని కొత్తది ఏర్పాటు చేయాలని వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. పీవీ ప్రసాద్ నగర్ లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందచేయగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కరించాలని కార్పొరేషన్ ఎస్ ఈ శ్యాంసుందర్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. కాగా వచ్చిన వినతుల్లో కలెక్టర్ కు 4, కార్పొరేషన్ ఇంజినీరింగ్ శాఖకు సంబంధించి 18, కమిషనర్ కు సంబంధించి 4, డిప్యూటీ కమిషనర్ కు సంబంధి 4, ప్రణాళిక విభాగం కు సంబంధించి 3, హెల్త్ ఆఫీసర్ కు సంబంధించి 4, తహసిల్దార్ కు సంబంధించి 3, పోలీసు శాఖకు సంబంధించి 4, టీటీడీకి సంబంధించి 2, సీఎం ఆర్ ఎఫ్ కు సంబంధించి 2, తుడా విసి, ఆర్డీఓ, ఆర్ అండ్ బి, చంద్రగిరి ఎమ్మెల్యే కు సంబంధించి ఒక్కో వినతి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ రవి, డిప్యూటీ తహసిల్దార్ రామచంద్రయ్య, డిఈ లలిత కుమారి, ఎస్పీడీసీఎల్ ఏఈ ఉమాపతి పి 4 ప్రతినిధులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి నిర్మల్ జిల్లాలో నూతన ప్రతినిధుల ఎంపిక

కడప/నిర్మల్ మే 2 కదిలించే వార్త




ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ డా కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా మండల ప్రతినిధులు అడెల్లి సాయికిరణ్, గోవింద్ స్వామి, గంధమొల్ల ప్రకాష్ నూతన సభ్యులకు మానవ హక్కుల ఉల్లాంఘన, వాటి పరిష్కారం గురించి అవగాహన కల్పించారు. బడుగు బలహీన వర్గాల, పేదల, కుల మత బేధం లేకుండా అందరూ సమానమే అనే ఆలోచనతో మానవసేవయే మాధవ సేవగా భావించి మా వంతు సేవా కార్యక్రమాలు చేస్తామని ముందుకు వచ్చినటువంటి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. సాప పండరి మాట్లాడుతూ అంటరానితనం, బాల్య వివాహాలు అరికట్టడం, మత్తు పానీయాలపై యువత జీవితం చిత్తుకాకూడదని పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు విద్యార్థులలో మత్తు పానీయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, హెల్మెట్ ధరించాలని, గ్రామస్థాయి నుండి ఎక్కడి వరకైనా అవినీతి అన్యాయం జరిగిన ప్రశ్నించే గొంతుకగా నిలబడాలని, ఓటు హక్కు పై, రాజ్యాంగంపై, చట్టాలపై ప్రజలలో చైతన్యం తీసుకురావాల్సిన ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాలతో మన రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు వెళ్లాలని నూతన ప్రతినిధులకు సూచించారు.

# మోడీ “గ్యాస్” దోపిడీ త్వరలో పెట్రోల్, డీజిల్ “నిలువు దోపిడీ”

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

కడప మే 2 కదిలించే వార్త



మత విద్వేష పాలకుడు ప్రధాని నరేంద్ర మోడీ మరో మారు ప్రజలపై విరుచుకు పడుతూ వాణిజ్య గ్యాస్ ఒక సిలిండర్ ధరను ఏకంగా వెయ్యి రూపాయలకు పెంచుతూ కొత్త తరహా దోపిడీ చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫాసిస్టు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. అంతేకాకుండా రానున్న మూడు రోజుల్లో ఒక లీటరు పెట్రోల్, డీజిల్ పై ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు పెంచి నిలువు దోపిడీకి రంగం సిద్ధం చేసినట్లు ఆరోపించారు. కేవలం ప్రజలను హిందూ, ముస్లింలుగా విడగొట్టి దేశాన్ని దోపిడీ చేస్తున్నట్లు విమర్శించారు. జీవన వ్యయం నరేంద్ర మోడీ దుర్మార్గపు పాలనలో పెరిగి ఉపాధి అవకాశాలు లేక ప్రజలు బతుకు దుర్భరమై ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతూ వారిలో జీవనోపాధికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దోపిడీకి మాత్రమే ప్రజలను పావుల్లా వాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దీన్ని పూర్తిగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ అడుగులకు మడుగులొత్తుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ధరల పెరుగుదలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు దేశంలో శాంతి భద్రతలను పూర్తిగా ధ్వంసం చేసి ముస్లిం మైనార్టీలను ఊచకోతకు కోస్తూ, మసీదులను విధ్వంసం చేస్తున్న దుర్మార్గపు పాలకుడు నరేంద్ర మోడీ అంటూ ఘాటుగా విమర్శించారు. దళితులు, క్రిస్టియన్లు అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నాడ న్నారు. దేశాన్ని ఆర్థిక ంగా పూర్తిగా పతనం చేశాడని విమర్శించారు. మన దేశం ఆర్థిక సంక్షోభంలో పూర్తిగా కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ కరెన్సీని పాతాళానికి తొక్కేశాడని ఆరోపించారు. ఒక డాలర్ కు ప్రతిగా మన దేశ కరెన్సీ 94.95 రూపాయలుగా నిలవడం దారుణమ న్నారు. ఈ విధంగా దేశ కరెన్సీ విలువను పూర్తిగా పతనం చేసిన అసమర్థపాలకుడుగా నరేంద్ర మోడీ ఘనత సాధించాడన్నారు. ప్రజలు జీవించడానికి ప్రయాస పడుతున్న దయనీయ పరిస్థితులలో సీఎం చంద్రబాబు మద్దతిస్తున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో మధ్యతరగతి, పేదలు పూర్తిగా ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 12 సంవత్సరాల నుండి దేశాన్ని శీనస్థితికి చేర్చిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వాల విఫల పాలన వల్ల దేశంలోని మధ్యతరగతి, పేదలు, చేతివృత్తుల వారు పూర్తిగా జీవనోపాధి కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. సహజ వాయు ధరల పెరుగుదల దుష్పరిణామాలతో రెస్టారెంట్లు, హోటల్లు ఇతర వర్తకులు తమ వ్యాపారులను మూసివేస్తున్నారన్నారు. మతం పేరిట దేశ ప్రజలను విభజించి దొంగ ఓట్లతో దొంగ ప్రభుత్వాలు నడుపుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు దేశ ఆర్థిక విధ్వంసానికి పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ ఈ ధరల పెరుగుదలపై ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కాకుండా, కేవలం ప్రజలను మోసం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిగా పెట్టుకున్నయన్నారు. ప్రజలు ఇప్పటికే దారిద్ర్యం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త మే 2



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ట్రిబుల్ ఐటీ విద్యార్థుల ఘనత

- ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి




వేంపల్లె కదిలించే వార్త మే 02

ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి గాను క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో తమ సత్తా చాటారు. తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలకు ఎంపికై రికార్డు సృష్టించినట్లు డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఇంటెల్, కాగ్నిజెంట్ , వైసాక్ ల్యాబ్స్ , మోస్‌చిప్ , కోవేసేంట్, అచల ఐటీ, వాసర్ లాబ్స్ , గ్లాస్ డేటా వంటి అనేక అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయి సంస్థలు పాల్గొన్నాయి. ఈ సంస్థలు నిర్వహించిన కఠినమైన ఇంటర్వ్యూల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు. మొత్తం 643 మంది విద్యార్థులకు గాను 470 మంది ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. వారి నిరంతర కృషి మరియు అధ్యాపకుల శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ సంద్ర , పరిపాలనాధికారి రవి కుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, శ్యామ్, సత్యానందరామ్, సుందర్, రవిబాబు, వివిధ విభాగాల శాఖాధిపతులు మరియు అధ్యాపకులు విద్యార్థుల విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ వారికి శు భాకాంక్షలు తెలిపారు.

# గండిక్షేత్రంలో అసలు ఏమి జరుగుతోంది.

- గండి క్షేత్రానికి వచ్చిన ఒక తెలంగాణ ఆర్యవైశ్య యువకునికి చేదు అనుభవం.
- అర్చకుల పద్ధతి మారదా.
- పట్టించుకోని అధికార యంత్రాంగం.
- గండి క్షేత్రం పద్ధతి మారదా అంటూ ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు.

గండి కదిలించే వార్త మే 02



జనసేన పార్టీ వేంపల్లె మండల నాయకులు గోసుల ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి ఆంజనేయ స్వామి ఆలయంలో అస్సలు ఏమి జరుగుతుంది. గండికి వచ్చిన ఓ తెలంగాణ ఆర్యవైశ్య భక్తుడు అవమానానికి గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. తెలంగాణకు చెందిన భార్గవ్ అనే భక్తుడు ఆకు పూజ కోసం రూపాయలు 500 చెల్లించి టికెట్ కొనుగోలు చేశాడు అయితే పూజ నిర్వహించాల్సిన అర్చకులు అదనంగా రూపాయలు 200 ఇవ్వాలని డిమాండ్ చేశారని డబ్బులు ఇస్తేనే అర్చన చేస్తామని చెప్పారని ఆరోపించాడు. అసలు గండి క్షేత్రంలోనే ఇలా ఎందుకు జరుగుతుంది. ఇదివరకు మునుపే అర్చకులు పై చాలా సమస్యలు వచ్చాయి అది మరవక ముందే మళ్లీ ఇది ఒక సమస్య. ఇలా ఒకదాని వెనక ఒకటి సమస్యలు వస్తూనే ఉంటాయా. సంబంధిత అధికారులు సమస్యలను పట్టించుకోరా, అసలు అధికార యంత్రాంగం ఏమి చేస్తుంది. భక్తితో భక్తులు స్వామి దర్శనం కోసం దేవాలయానికి వస్తే ఇటువంటి అక్రమ వసూళ్ల పరిస్థితి ఏంటి? ఎంతమంది భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరూ ఇలా ఇబ్బంది పడాల్సిందేనా, దయచేసి ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఒక విలేకరిగా, ఒక జనసేన నాయకుడిగా అడుగుతున్నాను అని మాట్లాడారు.

# వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

ఎస్ఐ తిరుపాల్ నాయక్



వేంపల్లె కదిలించే వార్త మే 02

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. సీఐ టి.నరసింహులు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనాద్ రెడ్డి, బాబా పకురుద్దిన్ పాల్గొన్నారు.

## టీటీడీ ఈవో రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిసిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుమల కదిలించే వార్త 2 మే

తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర ని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం నందు గల ఈఓ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తుడా ఛైర్మన్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి ఈఓ తో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు జరిగింది

## ప్రజలపై భారము ... ప్రభుత్వాల వైఫల్యమా... కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్


కడప మే 2 కదిలించే వార్త



వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరను ఒక్కసారిగా సిలిండర్ మీద 993 రూపాయలు పెంచడం దారుణమని ఇది ప్రజలపై భారం ప్రభుత్వాల వైఫల్యమా అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్ దొజమెత్తారు. శనివారం మీ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 1వ తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 28 రూపాయలు, మార్చి 7వ తారీఖున 114 రూపాయలు,ఏప్రిల్ మాసంలో 196 రూపాయలు పెంచడం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా 993 రూపాయలు పెంచడం జరిగింది . దీని వలన టీ కొట్లు,డాబాలు,హోటల్లు, బేకరీలు స్వీట్ షాప్లు ఇలా ప్రతి ఒక్కరి మీద కేంద్ర ప్రభుత్వం అదనపు ప్రారంభం మోపింది. అంతర్జాతీయంగా పెట్రోల్ ధరలు పెరిగాయి కాబట్టి వాణిజ్య సిలిండర్ల ధరలు పెంచడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సాకు మాత్రమే. అంతర్జాతీయంగా పెట్రో ధరలు తగ్గినప్పుడు సిలిండర్ ధరలు తగ్గించకుండా ఆ లాభాన్ని కంపెనీలు, ప్రభుత్వం మూటగట్టుకున్నాయి. ధరలు పెరిగినప్పుడు ఏమో ప్రజల మీద భారం మోపుతున్నారు. మే 4న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పెట్రోలు, డీజిల్ వంటగ్యాసు ధరలు మోడీ ప్రభుత్వం పెంచుతుందన్న అనుమానాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. మోడీది కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా తయారయిందని కదిరి ప్రసాద్ గౌడ్ ధ్వజమెత్తారు.

## భానుడి భగభగకు భగ్గుమన్న ద్విచక్ర వాహనం

పులివెందుల కదిలించే వార్త మే 2



వేసవి తీవ్రత వలన ప్రజలు అనేక రకాలుగా అవస్థలు పడుతుండగా శనివారం నాడు భానుడి భగభగకు ద్విచక్ర వాహనం బగ్గుమన్న ఘటన పులివెందులలో చోటు చేసుకోవడం జరిగింది. వేసవి పూర్తిస్థాయిలో ప్రారంభ మైనప్పటి నుండి భానుడు భగభగమంటుండగా ఉదయం తొమ్మిది దాటితే ఎండ వేడిమి తట్టుకోలేక అనేˇమంది ఇంటికి పరిమితం అవుతున్నారు. వీధి వ్యాపారులు ఎండ తీవ్రత నుంచి రక్షించుకోవడానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందుతున్నారు. ఎండ తీవ్రత మరింత తీవ్ర రూపం దాల్చింద నడానికి నిదర్శనంగా శనివారం పులివెందులలోని సత్రం స్కూల్ వద్ద ఎండ తీవ్రతకు ద్విచక్ర వాహనం నుండి మంటలు రాగా సమీపం వారు గ్రహించి నీటిని చల్లి పరిస్థితిని చక్కదిద్దారు. ఏదిఏమైనప్పటికీ రానున్న రోజుల్లో ఎండ తీవ్రతను తగ్గించుకునేందుకు ప్రజలు మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## అమ్మవారి అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ పులివెందులలో చల్ల కార్యక్రమం

**- పులివెందుల పట్టణంలో ఎక్కడ జంతుబలి జరగకూడదు**

**- కార్యక్రమ విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని దేవర కమిటీ పిలుపు**

పులివెందుల పొదిలించే వార్త మే 2 అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ పులివెందులలో చల్ల కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణంలో ఎక్కడ ఆదివారం జంతుబలి నిర్వహించకూడదని, కార్యక్రమ విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని దేవర కమిటీ పిలుపునిచ్చారు. పట్టణంలో అమ్మవారు ఎక్కువగా ఉన్నందున, అమ్మవారిని చల్లబరిచేందుకు చల్ల బోనం సమర్పించుటకు దేవర కమిటీ నిర్ణయించినది. కావున మే నెల 3వ తేదీ ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు స్థానిక పులివెందుల పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం దగ్గరకు బోనాలు తీసుకుని వస్తె, మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్ళి అమ్మవార్లకు చల్ల బోనాలు సమర్పించి, వారిని శాంతపరచ మనవి. చల్ల చేయు రోజు అనగా, మే నెల 3వ తేదీన ఆదివారం నాడు పట్టణంలో ఎటువంటి జంతు బలి చేయరాదని విన్నవిస్తూ ఆరోజు మాంసాహార విక్రయాలు కూడా చేయరాదని మనవి. మాంసం విక్రయించే దుకాణాలు అన్ని మూసేయవలసినదిగా కోరారు. చల్ల బోనం తయారు చేసే విధానం:కుమ్మరి దగ్గర కొత్త కుండను కొని, దాన్ని శుభ్రంగా నీటితో కడిగి ఆరబెట్టాలి. తర్వాత ఉప్పు లేకుండా అన్నం వండాలి. అన్నం వండిన తర్వాత మట్టి కుండకు పసుపు పట్టించి, కుంకుమతో 5 బొట్లు పెట్టి, తెల్ల దారంను 5 పోగులు తీసుకుని, పసుపును పట్టించి, దానికి ఒక తమలపాకును , వేపమండను మరియు కొన్ని పూలను తీసుకుని ముడి వేసిన దారంను మట్టి కుండకు అలంకరించాలి. వండిన అన్నం చల్లారిన తర్వాత మట్టి కుండలోకి తీసుకుని, ఉప్పు లేకుండా పెరుగుతో కాస్త జిగటగా ఉండేలా కలిపి, ఒక ఎర్రగడ్డను అందులో ఉంచాలి. కుండపైన ఒక మూకటినిమూసిఉంచాలి. ఇలా అమ్మవారి చల్ల బోనంను తయారు చేసుకోవాలని తెలియజేశారు

## పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం (RDSS), ప్రధానమంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ పథకాల ప్రయోజనాలు గురించి ప్రజలలో మరింత అవగాహన పెంచాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**- అర్హులైన అందరికీ విద్యుత్ సబ్సిడీ చేరేలా చర్యలు తీసుకోవాలి తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి**







**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 2 మే**

తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం (=ఖూా), ప్రధానమంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ పథకాల ప్రయోజనాలు గురించి ప్రజలలో మరింత అవగాహన పెంచాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విద్యుత్ కమిటీ మెంబర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ , విద్యుత్ కమిటీ చైర్మన్, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి అధ్యక్షతన విద్యుత్ శాఖ కు సంబంధించి RDSS (Revemped Distribution sector scheme) PMసూర్య ఘర్, పథకం, పీఎం కుసుమ వంటి పథకాల పనుల పురోగతిపై జిల్లా విద్యుత్ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. RDSS ( Revemped Distribution sector scheme) పథకం కింద జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో గృహ మరియు వ్యవసాయ అవసరాల కోసం వేర్వేరు విద్యుత్ లైన్ల ఏర్పాటు లక్ష్యంగా చేపట్టిన పథకం అని అన్నారు. ఈ పథకం ద్వారా గృహాలకు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి, కుటీర పరిశ్రమలు మరియు చిన్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మొత్తం 643 కోట్ల వ్యయంలో, ఇప్పటివరకు 140 కోట్ల పనులు పూర్తయ్యానీ, లక్ష్యంగా పెట్టుకున్న 450 ఫీడర్లలో, 211 ఫీడర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. PM సూర్య ఘర్ పథకం కింద సాధారణ వర్గం (Capex Model) 1ఔె, 2ఔె, 3ఔె సోలార్ యూనిట్లపై సబ్సిడీ అందిస్తోందన్నారు. సాధారణ వర్గం కింద జిల్లాలో 4500 కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. SC/ST వర్గాలకు (ఖూా వీశీవశ్రీ) నెలకు 200 యూనిట్ల లోపు వినియోగం ఉన్న లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కింద జిల్లాకు లక్ష్యంగా ఉన్న 36,000 కనెక్షన్లలో, ఇప్పటివరకు 2,600 కనెక్షన్లు పూర్తి అయ్యాయి అని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పీఎం కిసాన్ పథకం కింద వ్యవసాయ పంప్ సెశీట్లకు సోలార్ విద్యుత్ అందించేందుకు ఈ పథకం అమలులో ఉందనీ,ప్రభుత్వ మరియు ప్రైవేట్ భూముల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, రైతులకు పగటిపూట నిరంతర విద్యుత్ అందించడం ప్రధాన లక్ష్యంగా ఈ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. పై పథకాల గురించి విపులంగా తెలిసేలా గ్రామ సభలు నిర్వహించి ఈ పథకాల యొక్క ఉపయోగాలు అందరికీ తెలియజేయాలని తెలిపారు. ప్రతి గ్రామం కూడా ఈ పథకంలో కవర్ అయ్యేలా చూడాలన్నారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. నారాయణవనం పవర్ లూమ్స్ సమస్య, చిట్టమూరు మండలంలోని ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ సరైన విధంగా అందకపోవడం వంటి అంశాల గురించి పార్లమెంట్ సభ్యులు వివరాలను కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలు సబ్సిడీ పరిధిలోకి రాకపోవడం వల్ల రైతులు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకంపై పట్టణ ప్రాంతాల్లో సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రజలకు ఈ పథకం ప్రయోజనాలు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే వ్యవసాయ అవసరాల కోసం పీఎం కుసుమ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తీర మరియు మెట్ట ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యం అందుబాటులో లేని ప్రాంతాల్లో సోలార్ ఎనర్జీపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ఈ పథకాలు వారికి చేరువయ్యేలా చేయాలని సూచించారు. గ్రామాలలోని చెరువు కట్టల వద్ద సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే అవకాశాలపై ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదనంగా గ్రామాల్లో విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు వీధి దీపాలను ఆటోమేటిక్ వ్యవస్థలతో అమలు చేయాలని, దీని ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ చర్యలన్నీ సమర్థవంతంగా అమలు అయితే ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరడంతో పాటు విద్యుత్ వినియోగంలో సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ వి. చంద్రశేఖర రావు, కన్స్ట్రక్షన్ పి.ఈ ఈ బాలాజీ , తిరుపతి, అర్బన్ రూరల్, పుత్తూరు, నాయుడుపేట, ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు, కన్స్ట్రక్షన్ డిప్యూటీ ఈ ఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చే వాకర్స్ మ్యాగజైన్ విడుదల మరియు లోగో ఆవిష్కరణ కలెక్టర్

**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 2 మే తిరుపతి** కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలో వాకర్స్ ఇంటర్నేషనల్ నూతన మ్యాగజైన్లో మరియు లోగో ఆవిష్కరణను కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ పి రవి రాజు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ పి రవి రాజు మాట్లాడుతూ 1986లో ఏర్పడిన వాకర్స్ అసోసియేషన్ నుంచి నేటికీ రెండు వేలకు పైగా అసోసియేషన్ లు నెలకొల్పిన వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 40 సంవత్సరాల వసంతాన్ని పూర్తి చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వాకర్స్ మ్యాగీజైన్ మరియు లోగోను ఆవిష్కరింప చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో వాకర్స్ కు సేవలు చేసేందుకు వివిధ రూపాలలో ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంకటేశ్వర మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ రోజు రోజుకు దినదినాభివృద్ధి చెందుతూ సేవే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. తర్వాత వాకర్స్ మ్యాగజైన్ విడుదల చేసి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ కోనేటి రవిరాజు, కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరెడ్డి, కార్యదర్శి సుబ్బారావు, వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు, కార్యదర్శి చంద్ర, అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ కార్వేటినాగారం అధ్యక్షులు నడింపల్లి యువరాజు,బండ్ల సోమేశ్వర్ , కృష్ణంరాజు, ఉదయ్, రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు



## అన్నమయ్య కీర్తనల మధ్య శ్రీవారి దివ్య కల్యాణ మహోత్సవం

**- గోవింద నామస్మరణతో మారుమోగిన తాళ్లపాక**

**- భక్తి వైభవంతో ప్రారంభమైన అన్నమయ్య జయంతి ఉత్సవాలు**

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 2 మే**

తిరుపతిలో అన్నమాచార్య ప్రాజెక్టు లో శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాలు శనివారం అన్నమయ్య జిల్లా తాళ్లపాకలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం శ్రీవారి దివ్య కల్యాణం కన్నులపండువగా జరిగింది. ఉదయం 10 గంటలకు వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను కల్యాణవేదికకు తీసుకువచ్చారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. పుణ్యాహవచనం, పవిత్ర హోమం, కంకణధారణ, మాంగళ్యధారణ, మంగళాశాసనం వంటి ఘట్టాలతో కల్యాణం వైభవంగా జరిగింది. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతులతో కార్యక్రమం ముగిసింది. టీటీడీ భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించగా, అనంతరం పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు ఉదయం 9 నుండి 10 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు చెన్నైకు చెందిన డా. తాళ్లపాక మీనలోచని సంగీత సభ, రాత్రి 7.30 గంటలకు కర్నూలుకు చెందిన శ్రీమతి లక్ష్మీ మహేష్ బృందం హరికథ గానం నిర్వహించనున్నారు. అన్నమయ్య విగ్రహం వద్ద ఊంజల్ సేవ వైభవంరాజంపేట--కడప రహదారిపై ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం 6.30 నుండి 7.30 గంటల వరకు శ్రీవారి ఊంజల్ సేవ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు



కళాకారులు అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. అనంతరం రాత్రి 7.30 గంటలకు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ రమణయ్య బృందం హరికథ కార్యక్రమం నిర్వహించనుంది ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 2 మే** తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, అధికారులతో కలసి శనివారం ఉదయం పరిశీలించారు. ఆలయంలోపల, పరిసర ప్రాంతాల్లోను, మార్కెట్ లో పొంగళ్ళు పెట్టె ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ కు సూచించారు. భక్తులకు వాహనాల వలన ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బయో మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. జంతుబలులు జరిగే ప్రాంతంలో శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బంది కలిగించే దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాలు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, అలయ ఈ.ఓ.జయకుమార్, డి.ఈ. రాజు, ఏసీపి లు పార్వతి ప్రియ, మూర్తి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.



# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.





# మన దేవుళ్లతో స్పానిష్ కంపెనీ బిజినెస్

## అమెరికాలో వీళ్లకు భలే గిరాకీ కూడా!





శుక్లాంబరధరం విష్ణుం.. ముద్దొచ్చే బొజ్జ గణపతి. కౌసల్య సుప్రజారామ.. నిలువెత్తు వేంకటేశ్వరుడు. తల్లీనిన్ను దలంచి.. చిరునవ్వుల సరస్వతీదేవి. వందే వందారు మందారం ఇందిరానంద కందలమ్..సిరులతల్లి లక్ష్మీదేవి. నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. శివాత్మకమైన మహా లింగం. అంతేనా.. తథాగత బుద్ధుడు, కరుణామయుడైన క్రీస్తు, ప్రేమైక జీవులు రాధాకృష్ణులు.. ఇలా అనేకానేక రూపాలు మనల్ని ఆధ్యాత్మిక జగత్తువైపు లాక్కెళ్తాయి. దేనికదే అపురూపం. ప్రతి బొమ్మలోనూ జీవకళ, అంతులేని వింత కాంతి. వీటిని తయారుచేసింది ఏ భారతీయ సంస్థో కాదు. స్పానిష్ లగ్జరీ పోర్స్‌లిన్ బ్రాండ్.. లాడ్రో! స్పెయిన్ నుంచి వచ్చి మరీ మన దేవతల విగ్రహాలను విక్రయించడం వెనుక లాడ్రోకు పెద్ద వ్యూహమే ఉంది. ఇప్పటికే, లాడ్రో వ్యాపారంలో పదకొండు శాతం భారత్ నుంచే జరుగుతున్నది. ఆ వాటా ఇంకొంత పెంచాలన్నది ఆలోచన. పాశ్చాత్య శిల్పాలు, గృహాలంకరణ వస్తువులు కూడా విక్రయిస్తున్నా.. 'స్పిరిట్ ఆఫ్ ఇండియా' కలెక్షన్‌లో భాగమైన దేవతా మూర్తులకే గిరాకీ ఎక్కువ. వీటి ధరలు ఎనిమిదివేల రూపాయల నుంచి రెండున్నర కోట్ల వరకూ ఉంటాయి. ఈ మధ్యే లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన 'కృష్ణార్జున-గీతా సందేశం' విగ్రహాలు శరవేగంగా అమ్ముడవుతున్నాయి. ధర అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షలు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి లభిస్తున్న ఆదరణ ఆ విదేశీ సంస్థను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో ధరను రూ. పద్దెనిమిదిన్నర లక్షల నుంచి అమాంతం ముప్పై లక్షలకు పెంచేశారు. ఆన్‌లైన్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు తయారీదారులు. ఈ మధ్యే లాడ్రో ఢిల్లీలో సువిశాలమైన షోరూమ్‌ను ప్రారంభించింది. 'భారత్‌లో విస్తరించాలనే ప్రయత్నంలో ఇది తొలి అడుగు' అంటారు ఆ సంస్థ సీఈవో అనా రోడ్రిగ్స్. భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. ఆ అవగాహన వల్లే కావచ్చు..







# క్షణాల్లో బనానాతో బర్ఫీ..

**తయారీ విధానమిలా:**

ఒక పాత్రలో కొబ్బరి కోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిష్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి.

## బనానా జాంగ్రీ బర్ఫీ తయారీకి కావల్సినవి

**అరటిపండ్లు - 3 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)**

**కొబ్బరి కోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,**

**మిల్క్ పౌడర్ - 1 కప్పు, బెల్లం తురుము (జాంగ్రీ) - ముప్పావు కప్పు,**

**ఏలకుల పొడి - అర టీ స్పూన్ (అభిరుచిని బట్టి),**

**చిక్కటి పాలు - పావు కప్పు (కాచినవి),**

**జీడిపప్పు, బాదం ముక్కలు - గార్నిష్‌కి సరిపడా**

# అతిగా ఆలోచిస్తున్నారా?

**మిత్ర ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తన పనితీరుతో రెండేళ్లలోనే టీమ్ లీడర్‌గా, నాలుగేళ్లలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఎదిగాడు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. ప్రతి ప్రాజెక్ట్ గురించీ ఒకటికి పదిసార్లు ఆలోచించేవాడు. పదే పదే మీటింగ్‌లు పెట్టేవాడు. కానీ ఏ నిర్ణయమూ తీసుకునేవాడు కాదు. దాంతో ప్రాజెక్టులు ఆలస్యమయ్యేవి. దీంతో మేనేజ్‌మెంట్ అతని పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేయసాగింది. ఆలోచనల నుంచి తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా మిత్రకు సాధ్యం కావడంలేదు. ఆఖరుకు కాఫీ తాగాలా, టీ తాగాలా అనే విషయం మీద కూడా అతిగా ఆలోచించడం**

# చిటికెలో గోధుమ





గోధుమ బిస్కట్స్ తయారీకి కావలసినవి: గోధుమ పిండి– 2 కప్పులు పంచదార పొడి – ముప్పావు కప్పు పైనే(అభిరుచిని బట్టి పెంచుకోవచ్చు), ఉప్పు – కొద్దిగా, కుకింగ్ సోడా – చిటికెడు పుచ్చగింజలు – 1 టీ స్పూన్ సోంపు – 1 టీ స్పూన్ నువ్వులు – 2 టీ స్పూన్లు, నెయ్యి, నీళ్లు – పావు కప్పు చొప్పున నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా: ముందుగా ఒక బౌల్లో గోధుమ పిండి, పంచదార పొడి, ఉప్పు, కుకింగ్ సోడా వేసుకుని బాగా కలుపుకోవాలి. అందులో పుచ్చగింజలు, సోంపు, నువ్వులు, నెయ్యి, నీళ్లు పోసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. ఆ ముద్దను 15 నిమిషాల పాటు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మరోసారి బాగా మెత్తగా చేత్తో కలిపి.. చిన్న చిన్న బిస్కట్స్‌లా

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti